01ATP17F_01ATP17F.qxd 17-06-2025 PM 10:52 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 18 జూన్ 2025 పేజీలు : 04

జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు

- ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం
- జర్నలిస్టులకు రావాల్సిన వాటి గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తా.. పల్లె సింధూర రెడ్డి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, మాట్లాడుతున్న పల్లె సింధూర రెడ్డి

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, బాలాజీ సంస్థల చైర్మన్ పల్లె కిషోర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉరవకొండ హెచ్ఎంటీవీ రిపోర్టర్‌కు కలెక్టర్, ఎమ్మెల్యే, జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు జిల్లాలో వివిధ ఛానళ్లలో పత్రికల్లో పని చేస్తున్న సుమారు మిగతా 2 లో...

త్వరలో దేశంలోనే ఆంధ్రాదే అగ్రస్థానం

- ప్రభుత్వం తరపున వీర జవాన్ ఫ్యామిలీకి రూ.50 లక్షల చెక్కు అందజేత
- గోరంట్ల, పుట్టపర్తి కేంద్రాల్లో మురళీనాయక్ విగ్రహాలు ఏర్పాటు
- రూ.16 లక్షలతో ఘాట్ వద్దకు సిసి రోడ్డు
- గోరంట్ల పట్టణంలో మార్కెట్ రోడ్డు విస్తరణకు రూ.80 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ
- రాష్ట్రంలో జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్న అభివృద్ధి, సంక్షేమం
- తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తున్నాం
- పారిశ్రామిక హబ్‌గా రాయలసీమ
- అనంతపురం - బెంగుళూరు మధ్య భారీ పరిశ్రమల ఏర్పాటు
- తల్లికి వందనంపై జగన్‌వి తప్పుడు ఆరోపణలు
- ఈ నెల 21న అన్నదాత సుఖీభవ అమలు
- మద్యం కేసుల్లో మా జోక్యం లేదు
- గోరంట్ల మండల పర్యటనలో మంత్రి సవితమ్మ

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల, జూన్ 17 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ మంగళవారం పర్యటించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద నుండి కూరగాయల మార్కెట్ రోడ్డు రావికుంటచెరువు కట్ట వరకు విస్తరించిన రోడ్డు నిర్మాణంలో భాగంగా 80 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవితమ్మ భూమి పూజ చేశారు. మంత్రి సవితమ్మ రాగానే స్థానిక మైనార్టీ నాయకులు ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమంలో మంత్రితో పాటు పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఎంపిడిఓ నరేంద్రకుమార్, మేజర్ పంచాయతీ ఇఓ సుబ్రహ్మణ్యం, స్థానిక మేదర పంచాయతీ సర్పంచు సరోజ, నాగేనాయక్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, నిమ్మల యువశేఖర్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడి, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, నిమ్మల చంద్ర, మేకల జయరాం, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, గిరిధర్‌గౌడ్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కల్లి తండాను మంత్రి సందర్శించారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా వీర మరణం పొందిన గోరంట్ల మండలం కల్లి తాండాకు చెందిన మురళీనాయక్ తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 50 లక్షల రూపాయల మిగతా 3 లో...

వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..

సమాజ సేవలో నేను సైతం అంటున్న ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బద్దే నాయక్

M.బద్దే నాయక్, School Asst., Hindi
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాకొడికి, శెట్టూరు మండలం.

: కుటుంబ వివరాలు :

తండ్రి : మూడే వెంకటానాయక్ తల్లి : మూడే లక్ష్మి బాయి
స్వగ్రామం: పాక్లూరు వెంకటాంపల్లి
సంతానం: ముగ్గురు కుమారులు
1. తిమ్మా నాయక్ (శ్రీరామ్ ఫైనాన్స్‌లో ఉద్యోగం)
2.రమేష్ నాయక్ (వ్యవసాయం) 3.బద్దే నాయక్

: విద్యాభాసం :

- 1 నుండి 5 వరకు ఎంపియుపిఎస్, వెంకటాంపల్లి
- 6 నుండి 10 వరకు జడ్‌పిహెచ్‌ఎస్, తిమ్మాపురం
- ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కళ్యాణదుర్గం
- డిగ్రీ, బిఏ, ఆర్ట్స్ కళాశాల,అనంతపురం
- పి.జి. ఎం.ఏ. హిందీ, ఎస్.వి.యూనివర్సిటీ, తిరుపతి

విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో జరిగింది. అన్న, తల్లి తండ్రులు కూలి పని చేస్తూ చదివించారు.

మా ఇద్దరిని మొదటి కుమారుడు తిమ్మానాయక్ మరియు బద్దేనాయక్ చదువుల కోసం రెండవ కుమారుడైన రమేష్ నాయక్ చదువు మానేసి తల్లి తండ్రులతో పాటు కూలి పని చేసి మాకు చదివించారు. పేదరికం వల్ల రెండవ కుమారుడు 7వ తరగతి మధ్యలో చదువు మానేసి మా కోసం కష్ట పడ్డారు.

2015 నుండి సర్వీస్ చేస్తున్నాను కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కువగా సహాయ సహకారాలు అందించాము

- 2015 నుండి నా జీతంలో 45 శాతంతో పాటు వ్యవసాయంలో వచ్చే ఆదాయంలో 60 శాతం సమాజ శ్రేయస్సు కోసమే ఖర్చు చేస్తున్నాము.
- 21-01-2024న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి విద్యవైద్యం కోసం వందల మందికి సహాయం అందించాము.
- 2025 జనవరి 19న మోడల్ డిఎస్‌సి నిర్వహించి డిఎస్‌సి అభ్యర్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపి రూ॥ 1,50,000 ప్రైజ్ మనీ అందజేయం జరిగింది
- పోలేపల్లి గ్రామానికి చెందిన శామ్యూల్ గారి కుతూరు జ్ఞాన జ్యోతి పద్మావతి యూనివర్సిటీ లో 2022లో B.Ed పూర్తి చేశారు కానీ కాలేజ్ ఫీ కట్టకపోవడం మూలన సంబంధిత సర్టిఫికెట్స్ కాలేజ్ యాజమాన్యం వారు ఇవ్వలేదు.తక్షణమే బద్దె నాయక్ గారు అమ్మాయి కాలేజ్ ఫీ సంబందించిన మొత్తాన్ని 15,000 లు చెక్ రూపంలో చెల్లించారు..తన డీఎస్సీ కోచింగ్ కూడా ట్రస్ట్ ద్వారా ఇప్పిస్తాం అని భాధ్యత తీసుకున్నారు
- కదరంపల్లి గ్రామం లో గాయత్రి అనే మహిళ భర్త ను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉండగా పిడుగులా ఆమెకు థైరాయిడ్ మరియు గుండె సంభందిత వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యం తో ఇల్లు కూడా గడవలేని పరిస్తితి ఉండగా స్థానికంగా ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా విషయం తెలుసుకుని INFINITY CHARITABLE TRUST చైర్మన్ బద్దె నాయక్ గారు ఆ కుటుంబానికి మందుల కోసం 10,000 రూపాయలు ట్రస్ట్ తరపున అందజేసి ఆ కుటుంబ తిండి కోసం మూడు నెలలకు సరిపడా పది వేల రూపాయల విలువైన నిత్యావసరాల ను తన సొంత నిధులతో ఇచ్చారు సహాయం చేసే సమయం లో ఏదో మొక్కుబడిగా కాకుండా ఆ తల్లికి ఒక బిడ్డలా కూర్చుని కష్టాలు విని ఇది సహాయం కాదు ఒక తోడు మాత్రమే అమ్మా అని బద్దె నాయక్ సార్ ఆ గాయత్రి గారితో చెప్తుంటే ఆమె తన బిడ్డ చెప్తున్నట్టుగా కన్నీళ్ళు కార్చటం అక్కడ ఉన్న అందరినీ కదిలించి వేసింది.
- బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే గొల్ల నరసింహులు, లలితమ్మ దంపతులకు 4 సంవత్సరాల రామ్మూర్తి అనే బాలుడు ఉన్నాడు రామ్మూర్తి కి మూడేళ్లుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధి సోకి క్రమంగా మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కావడంతో అచేతన స్థితిలో ఉన్నాడు.కనీసం తన ఆహారం కూడా తాను తీసుకోలేడుఆ బాలుడికి ఆహారం నోటి ద్వారా కాకుండా పొట్టలో నేరుగా ఒక ట్యూబ్ అమర్చి దానిద్వారా అందిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పేరు మోసిన ఆసుపత్రుల్లో వైద్యం చేయిస్తున్నారు కానీ వారికి స్తోమత అంతటి ఖరీదైన వైద్యం కు అయ్యే ఖర్చును భరించే స్తోమత లేదు. ఆ ఇబ్బందులు చూసి గ్రామస్తులు మన INFINITY CHARITABLE TRUSTను సంప్రదించగా Trust చైర్మన్ బద్దేనాయక్ గారు రూ॥ 15,000 చెక్ మరియు రూ॥ 8,000 విలువైన నిత్యావసర కిరాణా సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు.
- మన కళ్యాణదుర్గం నియోజకవర్గం లో బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ కు గురై కోలుకున్న వారిలో ఒకరు ఎనుముల దొడ్డి గ్రామానికి చెందిన బోయ మహదేవ కు అత్యవసర వైద్యం బెంగళూరు లో అవసరం అయింది.గత మూడేళ్లుగా మహదేవ కు బద్దె నాయక్ గారు అవసరం అయిన ప్రతీ సారి చేస్తూ ఉన్నా ఇప్పుడు మళ్లీ సర్జరీ అవసరం అయింది అని తెలుసుకుని INFINITY CHARITABLE TRUST తరపున 20,000 రూపాయలను ట్రస్టు సభ్యులు అందజేశారు
- యాటకల్లు గ్రామానికి చెందిన భానుప్రకాష్ 8 వ తరగతి చదువుతూ ఆడుకుంటున్నప్పుడు ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డారు.వెన్నెముక కు తీవ్ర గాయం అయ్యి లేవలేని పరిస్థితుల్లో పూర్తిగా బెడ్ కే పరిమితం అయ్యాడు.ఆసుపత్రులకు తిరగగా ఆపరేషన్ అయింది కానీ మందులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం INFINITY CHARITABLE TRUST చైర్మన్ బద్దె నాయక్ గారి దృష్టికి రాగా అక్కడ అవసరాన్ని బట్టి మందులు ఇతర అవసరాల కోసం 20,000 రూపాయలను భానుప్రకాశ్ కుటుంబానికి అందజేశారు.

అధికారుల సమన్వయంతో కలసి పనిచేద్దాం



పల్లె బాటలో ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమస్యల పరిస్కారం కోసం పల్లె బాట ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎస్సీ కాలనీలో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు త్వరలోనే బీటీపీ పనులు ప్రారంభిస్తాం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రకటించిన తల్లికివందనం అమలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం

కళ్యాణదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు గ్రామాల్లో అదకారులతో కలసి పల్లె బాట ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామంలో పల్లె బాట కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కాలనీలో ఇళ్ల వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ వైర్లు మార్చాలని కోరగా వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు..ఒక్కో శాఖ అధికారులతో మాట్లాడించి వారి శాఖల నుంచి ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేప్పి వారి ఫోన్ నంబర్లను గ్రామస్థులకు తెలియజేశారు అనంతరం కాలనీ వాసులతో కలిసి సహపంతి భోజనం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ త్వరలోనే కళ్యాణదుర్గం ప్రజల జీవనాడి బీటీపీ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని, నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు.. తల్లికివందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు వస్తే, అందులో జిల్లా కలెక్టర్ ఖాతాకురూ. 2 వేలు పాఠశాలల అభివృద్ధి కోసం జమ అవుతుందని తెలిపారు. ఎస్సీ కాలనీలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని తెలిపారు. అలాగే నూతిమడుగు గ్రామంలో ఆగిపోయిన ఏపీఆర్ ఎస్ పాఠశాల భవనం మిగతా 2 లో...

రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రామగిరిలో పాఠశాలలకు తాళాలు వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

- అధికారులారా మా పిల్లల భవిష్యత్తుతో చెలగాటమా..?
- మోడల్ ప్రైమరీ పాఠశాల మాకొద్దు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కావాలి
- పాతపద్ధతినే కొనసాగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థుల నిరసన

పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు

పామిడి, జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చిన విద్యాశాఖాధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాలకు తాళాలు వేసిన సంఘటన మండల పరిదిలోని రామగిరి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. మోడల్ ప్రైమరీ పాఠశాల మాకొద్దు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కావాలి.. అధికారులారా మా పిల్లల భవిష్యత్తుతో చెలగాటమా..? అంటూ మండిపడ్డారు. 2025-26 విద్యాసంవత్సరం ఇక్కడ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకే కొనసాగించటం జరుగుతుందని మిగిలిన 6,7,8వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులంతా ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వెళ్ళాలంటూ అధికారులు ఆదేశిస్తుండటం ఎంతవరకూ సమంజమని ప్రశ్నిస్తూ గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండల మిగతా 2 లో...

గురుకుల ప్రవేశం గందరగోళం...!

అనంత జిల్లా విద్యార్థులకు ఇతర జిల్లాలో సీటు అలాట్
ఇతర జిల్లాల విద్యార్థులకు అనంతలో ఎటు వెళ్లలేక ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
సొంత జిల్లాలోనే సీటు కావాలని దరఖాస్తులు వెల్లువ

డీసీవో కార్యాలయం వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

గతంలో ఎన్నుడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశాల్లో గందరగోళం నెలకొంది. సాధారణంగా జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకుంటారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. జోన్ పరిధిలోని జిల్లాల్లోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయం విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియదు. ప్రతిభ ఆధారంగా సొంత జిల్లా పరిధిలోనే సీట్లు వస్తాయని అనుకున్న విద్యార్థులకు సీటు అలాట్ మిస్సెజ్‌ను చూసి షాక్‌కు గురైయ్యారు. జిల్లా పరిధి దాటి సీటు రావడంతో ఏమి చేయాలో దిక్కుతోచన గందరగోళానికి గురైయ్యారు.

ఉమ్మడి అనంతపురం జిలాలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు-అంబేద్కర్ గురుకులాలు 28 ఉన్నాయి. అందులో 16 పాఠశాల గురుకులాల్లో 5వ తరగతికి 80 సీట్లు చొప్పున 1200 సీట్లు, 13 జూనియర్ కళాశాల గురుకులాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు 80 సీట్లు చొప్పున 1040 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లు భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో ఐదో తరగతికి 7593, ఇంటర్‌కు 4944 దరఖాస్తులు వచ్చాయి. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత ఐదో తరగతికి ఎంపికై విద్యార్థుల జాబితాలను రెండు విడతల్లో విడుదల చేశారు. ఇంటర్‌కు ఎంపికై జాబితా విడుదల అయ్యింది. గురుకులాలకు ఎంపికై విషయాన్ని ఉన్నతాధికారులు విద్యార్థులు ఇచ్చిన వెబ్‌పైల్‌కు తెలియజేస్తూ మెసేజ్‌ను పంపించారు. అయితే తమ విద్యార్థికి రాయలసీమలోని ఇతర జిల్లాల్లో సీటు వచ్చిందనే మిస్సెన్‌ను చూసి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు షాక్‌కు గురైయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే సీటు వస్తాదని ఆశతో ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒక్క సారిగా ఆ మిస్సెజ్ చూసి ఆందోళనకు గురైయ్యారు. ఇతర జిల్లాల్లో తమ పిల్లలను జాయిన్ చేయిస్తే చూసి రావడానికి చాలా ఖర్చు అవుతుందని, ఒక వేళ ఏదైనా జరిగితే వెళ్లడానికి చాలా సమయం పడుతుందని, తదితర కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు అనంతపురంలోని జిల్లా కన్వీనర్ కార్యాలయానికి వెళ్లి తమ పిల్లలకు జిల్లాలోనే సీటు కేటాయించాలని అర్జీలు రాసిస్తున్నాయి. అలాంటి అర్జీలు ఇప్పటి వరకు దాదాపు 250కి పైగా వచ్చినట్లు సమాచారం. అయితే సీటు వచ్చిన రెసిడెన్సియల్ స్కూల్లోనే కంప్యూటర్‌లో స్లయిడింగ్ అనే ఆప్షన్ ఇచ్చుకుంటే మరొక చోటకు బదిలీ అవ్వడానికి అవకాశం ఉందని అధికారులు చెప్పడంతో కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా స్కూల్‌కు స్వయంగా వెళ్లి, మరి కొందరు ఫోన్‌లోనే స్లయిడింగ్ అనే ఆప్షన్ ఇవ్వడం జరిగింది. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాకు సీటు బదిలీ అవుతుందా? లేదా? అన్నది స్పష్టత అధికారులు నుండి స్పష్టత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు గందరగోళానికి గురవుతున్నారు. ఒక వైపు సీటు వచ్చిందనే సంతోషం...మరొక వైపు ఇతర జిల్లాలో సీటు వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్య ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇదే మిగతా 2 లో...

మారెమ్మ సేవలో వైసిపి ఇన్‌చార్జ్

హిందూపురం టౌన్ జూన్ 17 ప్రభాతవార్త

జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న దీపిక

హిందూపురం మున్సిపాలిటీ 27వ వార్డు అంబేద్కర్ నగర్లో మంగళవారం జరిగిన దండు మారెమ్మ జాతరలో వైఎస్ ఆర్సిపి హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి జ్యోతుల ఉత్సవానికి హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి యువ నాయకుడు అంబేద్కర్ నగర్ నవీన్, శ్రీరాములు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష గ్రానైట్ అందించిన మంగేష్

హిందూపురం జూన్ 17 ప్రభాతవార్త

పూజల్లో పాల్గొన్న నాయకులు

పట్టణంలో శ్రీకంఠపురం ఎస్.సి. కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన మునకు టీడీపీ సీనియర్ నాయకులు మంగేష్ లక్ష రూపాయలు విలువ గల గ్రానైట్ ను ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్ గిరీష్, నాయకులు తిమ్మయ్య, టైలర్ గంగాధర్, సాగునీటి చెరువు వెంకటేష్, మహేష్, ఉదయ్, ఆదెప్ప, నరసింహప్ప, గంగప్ప పాల్గొన్నారు.

ఘనంగా దండు మారెమ్మ జాతర

జ్యోతులతో వీధుల్లో ఊరేగింపు

హిందూపురం జూన్ 17 ప్రభాతవార్త

పాల్గొన్న టిడిపి నాయకులు

స్థానిక అంబేద్కర్ నగర్ లో వెలసిన దండు మారెమ్మ ఆలయం జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆ ప్రాంత మహిళలు శిరస్సుపై జ్యోతులను మోసుకొని పురవీధుల్లో భక్తి శ్రద్ధల మధ్య ఊరేగింపు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక

ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

నాయకులు జయసింహ, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, నాయకులు మంగేష్, కన్వీనర్ రాము, కౌన్సిలర్ సతీష్, భాస్కర్, పవన్ కుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంట సాగుపై రైతులకు అవగాహన

హిందూపురం టౌన్ జూన్ 17 ప్రభాతవార్త

భూసార పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు అందజేస్తున్న ఏవో సురేంద్రనాయక్

హిందూపురం మండలం చలివెం దుల, బాలంప ల్లిలలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా పంట సాగుపై రైతులకు మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్ అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వేసవి దుక్కుల వలన ఉపయోగాలు, మొక్కజొన్నలో విత్తన శుద్ధి, కలుపు యజమాన్యం భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, యాంత్రికరణం, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా భూసార పరీక్షల ఫలితాలను రైతులకు పంపిణీ చేశారు. పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాధిక మాట్లాడుతూ సీజన్లో పశువులలో వచ్చే రోగాలు వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పుష్పలత, స్వప్న, రమ్యకృష్ణ, రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

అగ్రి గోల్డ్ భూములను పరిశీలించిన సిఐడి అధికారులు

బ్రహ్మ సముద్రం జూన్ 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్, అనంతపురం వారి ఆదేశాల మేరకు మంగళవారం అగ్రిగోల్డ్ సంస్థకు సంబందించిన బ్రహ్మసముద్రం మండలం,పరిధిలోని సంతెకొండాపురం గ్రామ పొలం సర్వే నంబర్లు 91, 92, 93, 101, 102, 12, 236, 237, 251ఏ, 251డి, 281, 282, 283, 284, 312, 5142, 5162 ల యందు గల మొత్తం విస్తీర్ణం 76.44 ఎకరాల భూమిని ఆర్. సుమతి తహసీల్దార్ బ్రహ్మసముద్రం, వాహీద్ బాషా డి ఎస్ పి(సి ఐ డి) కర్నూల్ వారి ఆధ్వర్యంలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి సదరి భూముల యొక్కహద్దులను గుర్తించడమైంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు , ఎంపీడీఓనంద కిషోర్ తహసీల్దర్ ఆర్ సుమతి సాధిక్ బాష ఎస్సై (సి ఐ డి), ప్రతాప్ రెడ్డి డి ఎల్ సి కమిటీ మెంబెర్, అగ్రిగోల్డ్ ప్రతినిధులు గౌస్, కాదర్, నాగరాజు, ఆర్ ఐ నాగిరెడ్డి రెవిన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

అగ్రిగోల్డ్ భూములను పరిశీలిస్తున్న దృశ్యం

ఎంపీని కలిసిన బిజెపి నాయకుడు

హిందూపురం జూన్ 17 ప్రభాతవార్త

ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్ రెడ్డి.

రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ ను మంగళవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పుట్టపర్తి లో జరిగిన భారత దేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడిని రమేష్ రెడ్డి కలిసి స్థానిక సమస్యలు వివరించారు.

ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

కంబదూరు, జూన్ 17, ప్రభాతవార్త

కేసుల వివరాలను తెలుసుకుంటున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు కేసుల పురోగతి వంటి విషయాలు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

మండలకేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీ చేసిన కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మ సముద్రం జూన్ 17 ప్రభాతవార్త



విత్తన వేరుశెనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు. జడ్పిటిసి ప్రభావతమ్మల ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనం పంపిణీ చేశారు ఈ సందర్భంగా కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు రాయితీతో వేరుశనగ విత్తనం పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారాంచంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమ కోసం ఆహారిశ్రమలు పనిచేస్తాడని తొందరలోనే రైతుల ఖాతలలో డబ్బు జమచేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఇంటియందు చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం కార్యక్రమంద్వర ఒక్కొక్కరికి 13 వేలు చొప్పున జమచేయడం జరిగిందని అదేవిధంగా చిన్న చిన్న చిన్న సమస్యలతో రానివారికి త్వరలోనేజచేయడం జరుగుతుందని.మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని.రైతులు వేరుశనగ విత్తనం ను తమ పొలాల్లో విత్తు కొని సద్విని యోగం చేసుకోవాలని తెలియ చేశారుఈకార్యక్రమంలో కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు.జడ్పిటిసి ప్రభావత మ్మ. అగ్రికల్చర్ ఏఈఓ నందకిరణ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగస్వామి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

కణేకల్ తహసీల్దార్‌గా బ్రహ్మయ్య

కనేకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

కనేకల్లు నూతన తాహసిల్దార్‌గా బ్రహ్మయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా శింగనమల మండలం నుండి కణేకల్ కు బదిలీ పై వచ్చారు. నూతన తహశీల్దార్ కి డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ వీఆర్వోపవన్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ సహాయకులు స్వాగతం పలికినారు. ఈసందర్భంగా నూతనతాసిల్దార్ బ్రాహ్మయ్యమాట్లాడుతూ రైతులు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తామని భూ సమస్య లేకుండా వారి సమస్యలు పరిష్కరించేందుకు మొదట ప్రాధాన్యం ఇస్తామన్నారు.

గురుకుల ప్రవేశం గందరగోళం...!

మొదటిపేజి తరువాయి... సమస్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే దీనిపై గురుకులాల స్టేట్ సెక్రెటరీ స్పందించి విద్యార్థులకు ఆయా సొంత జిల్లాలకు సీటు బదిలీ అయ్యేలా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపై గురుకులాల స్టేట్ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

జిల్లాకు సీటు బదిలీ చేయాలని అర్జీలు వచ్చాయి : సోషల్ వెల్ఫేర్ గురుకులం డీసీవో కె.జయలక్ష్మి

ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన చాలా మంది విద్యార్థులకు రాయలసీమలోని ఇతర జిల్లాల్లో సీటు వచ్చింది. అయితే తమ పిల్లలకు సొంత ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే సీటు కావాలని ఇప్పటి వరకు దాదాపు 250 దరఖాస్తులు వచ్చాయి. వీటిని స్టేట్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాము. తదుపరి ఆదేశాలు ప్రకారంగా ముందుకెళ్తాం.

జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ..

ధర్మవరం రూరల్ జూన్ 17 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన ఖిజగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసంఖ్ని పుస్తకాన్ని ఆవిష్కరించిన పట్టణంలోని కేతిరెడ్డి కార్యాలయంలో వైసీపీ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించారని వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశామని మధ్యవర్తులు, అవినీతికి అవకాశం ఇవ్వకుండా ఐదేళ్లలో ఏకంగా రూ.2.81 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చామని తెలిపారు. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో.. ఇప్పుడు కూడా అదే మోసం చేస్తూనే ఉన్నారన్నారు. సమస్యలను ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. గట్టిగా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఏడాదిగా ఇదే తీరు కొనసాగుతుందని మేం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగానే ఉంటామని ఏడాదిగా ప్రజల పక్షాన నిలుస్తూ వచ్చాం. మా పోరాటం కారణంగానే ఏడాది తర్వాత తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని అది కూడా 67 లక్షల మందికి అని చెబుతున్నా వాస్తవానికి 37 లక్షల 70 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. నమ్మకానికి ప్రతిరూపం వైఎస్ జగన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అయితే మోసానికి ప్రతిరూపం చంద్రబాబు, కూటమి పార్టీలు లని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్, జిల్లా కార్యదర్శి చిగిచెర్ల ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నీలూరు ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ చందమూరి నారాయణ రెడ్డి, పెనుజూరి నాగరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

-ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌జెపి ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన గుర్తింపు శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆలింకో సంస్థ ద్వారా సహాయ పరికరాలను అందించడంలో భాగంగా గుర్తింపు శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యుడిఐడి కార్డులు పొందాలన్నారు. ఈ కార్డు పొందిన వారు ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర ప్రయోజనాలను సులభంగా పొందవచ్చన్నారు. కార్డు పొందిన వారికి చేతి కర్రలు, వాకర్లు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహ్మద్, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, పాల మల్లికార్జున, గుజిరి మహమ్మద్‌ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా గంగమ్మ జాతర

-పూజలు నిర్వహించిన రాష్ట్ర చైర్‌పర్సన్ సావిత్రి, గుమ్మనూర్ ఈశ్వర్

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర చైర్‌పర్సన్ అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో మంగళవారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ దేవత జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో

ఎమ్మెల్యే తనయుడు ఈశ్వర్ పూజలు చేస్తున్న దృశ్యం

కాలనీలో ప్రదర్శన గావించారు. అనంతరం పట్టణంలోని చెరువు కట్టపై వున్న గంగమ్మ పాదాల వద్ద ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సావిత్రి కాలనీలో వున్న ఆలయంలో గంగమ్మ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ప్రజా సంక్షేమ దృష్ట్యా గంగమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుఖశాంతులతో వుండాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రజక సంఘం సభ్యులు, ఎన్‌డిఏ కూటమి నేతలు, బిజెపి పట్టణ అధ్యక్షుడు వెంకప్ప, కార్యదర్శి నూర్ హసన్‌బాషా, రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రంగరాజు, కిరణ్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా మున్సిపల్ స్థలం కబ్జా

- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన దృశ్యం

రహదారికి ఆక్రమణలు అడ్డుగా వున్న దృశ్యం

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని రెండు వేలకు పైగా నివాసముంటున్న అనంతపురం రోడ్డులోని బిసి కాలనీలో ప్రధాన రహదారిని ఒక వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమణకు పాల్పడుతున్నాడు. ఇతడికి ఆ స్థలంపై ఎలాంటి హక్కులు లేనప్పటికీ ఆ స్థలంలో అతడు ఒక వాణిజ్య దుకాణం నిర్మాణం చేపట్టాడు. సదరు స్థలం దాదాపుగా 18 సెంట్లు మేర మున్సిపాలిటీకి చెంది వుండగా ఇప్పటికే అతడు నాలుగు గృహాలు, నాలుగు షాపులు నిర్మించి ఆదాయాన్ని సముపార్జిస్తున్నాడు. ప్రస్తుతం ఆ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని కబ్జా చేస్తూ దుకాణాన్ని నిర్మిస్తున్నాడు. మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా అతను ఈ నిర్మాణ చేపట్టాడు. ఈ వ్యవహారంపై కాలనీవాసులు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు ఫిర్యాదు చేయగా స్పందించిన ఆయన తక్షణమే నిర్మాణాలను నిలిపివేయించారు. అయితే మున్సిపాలిటీకి సంబంధించిన 18 సెంట్లు స్థలాన్ని స్వాధీన పరుచుకుని, ప్రజానీకానికి అనుగుణంగా ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై తాము మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళతామని కాలనీవాసులు పేర్కొన్నారు.

వైసీపీ నుండి బిజెపిలోకి చేరికలు...

వైసీపీ అవినీతి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత హరీష్ బాబు.

వైసీపీ దోపిడీ పాలనను బహిర్గతం చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం...! హరీష్ బాబు.

ధర్మవరం రూరల్ జూన్ 17 ప్రభాతవార్త

ధర్మవర మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో వైసిపి నుండి పలువురు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారా కొండయ్య చౌదరి, ఎజ్జే రమేష్, వసంతపురం రమేష్ తమ అనుచరులతో సహా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కడువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.,... ఇది కేవలం పార్టీలో చేరిక కాదని, ఇది నిజమైన అభివృద్ధి, పాలనా పారదర్శకత పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే, వైసీపీ నాయకులు మాత్రం అవినీతి కూపంలో మునిగిపోయారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చిగిచెర్ల సొసైటీ భూములలో 100 ఎకరాలకు పైగా బినామీ పేర్లతో అవినీతికి పాల్పడ్డారన్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయాన్ని ప్రజలకు తెలుసునని ఆయన తెలిపారు. నాడు-నేడు పథకంలో స్కూళ్ల అభివృద్ధి పేరిట వేల కోట్ల అవినీతిపై విచారణలు చేపట్టాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు డిమాండ్ చేశారు. స్కూళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు కేతిరెడ్డి కి లేదని, తన హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన అవినీతిపై ఆయన చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. కేతిరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ మద్దతుతోనే దోపిడీ రాజకీయాలు నడిపారని, రేషన్ బియ్యం తరలింపు, భూ కుంభకోణాలు, స్కూల్ పనుల్లో అవినీతి - ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి పరిపాలనను బట్టబయలు చేసే నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కేతిరెడ్డి ఎన్డీఏ కూటమి మంత్రి సత్యకుమార్ యాదవ్ పై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను హరీష్ బాబు తీవ్రంగా ఖండించారు. ఒక సామాన్య కుటుంబం నుంచి లారీ డ్రైవర్ కుమారుడిగా ఎదిగిన సత్యకుమార్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఆయన పేరును తలచే అర్హత నీకుందా కేతిరెడ్డి? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ప్రజలు విశ్వాసంతో బీజేపీలో చేరుతున్నారని హరీష్ బాబు తెలిపారు. కేతిరెడ్డి ట్యాంపరింగ్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం, 2019లో జగన్ గెలిచిన తీరు గుర్తుకు తెచ్చుకుంటే అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. గంజాయి తాగి పోలీసులపై దాడి చేసిన వారిని పరామర్శకు వెళ్లే నేతలతో ప్రజల భవిష్యత్తు నాశనం చేస్తే నిష్క్రమణ తప్పదు అని హెచ్చరించారు. చివరగా, ధర్మవరం నియోజకవర్గ ప్రజలు బీజేపీని విశ్వసిస్తూ మద్దతు పెంచుతున్నారని, వచ్చే రోజుల్లో మరింతమంది నాయకులు బీజేపీలో చేరబోతున్నారనే సంకేతాలను ఈ కార్యక్రమం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, మైనార్టీ మోర్చా నబి రసూల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చంద్ర మహేష్, బిజెపి నాయకులు వీర నారప్ప, వసంతపురం రమేష్, ఆర్వీటి ఆనంద్, పోతుకుంట రాజు, నారప్ప, గొట్లూరు అనిల్, లక్ష్మీనారాయణ, వడ్డే శీన, బోయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు

మొదటిపేజి తరువాయి... 270 మంది జర్నలిస్టులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే పిల్లలకు ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి, జిల్లాకలెక్టర్ ఈపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది పేద జర్నలిస్టులు ఉన్నారని..ప్రతి సంవత్సరం వారి పిల్లల చదువుల కు చాలా ఖర్చులు చేస్తుంటారన్నారు. ఇలాంటి జర్నలిస్టులకు ఎంతోకొంత సాయం చేయాలన్న ఉద్దేశంతోనే ఈ పుస్తకాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు తీసుకెళ్లామని.. కచ్చితంగా వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్య అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి కూడా ఒకప్పుడు జర్నలిస్టుగా పని చేశారని గుర్తు చేసుకున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఎంతో మంచి కార్యక్రమం చేశారని ఆయన అభినందించారు. జర్నలిస్టుల సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యుల లాంటి వారిని వారి పిల్లల కోసం పుస్తకాలు ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని.. ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మరోవైపు బాలాజీ, పివికేకే విద్యా సంస్థల చైర్మన్ పల్లె కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తాను తొలిసారి ప్రెస్ క్లబ్ కు రావడం చాలా సంతోషంగా ఉందని..ఇది తన సొంత ఇంటికి వచ్చినట్టు ఉందన్నారు. ఇక్కడ ఉన్న వారంతా తమ కుటుంబంలో భాగమేనని జర్నలిస్టుల పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం.. తమకు దక్కిన అదృష్టమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి సాయం కావాలన్నా చేస్తామన్నారు. ఉరవకొండలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జర్నలిస్టు కుమారుడి చదువు బాధ్యతలు తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

రామగిరిలో పాఠశాలలకు తాళాలు వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

ఎంఈఓ జయానాయక్‌కు విన్నవిస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు.

మొదటిపేజి తరువాయి... పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చివేసిన అధికారులు మిగిలన తరగతులను ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వీలినం చేస్తూ ఇక్కడ విద్యనభ్యశిస్తున్న పిల్లల (విద్యార్థుల) జీవితాలతో చెలగాటం అడుతున్నట్లైనని వెంటనే ఇక్కడ పాతపద్ధతినే కొనసాగించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఇక్కడి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యనభ్యశించేందకు అన్నిరకాల అవకాశాలు ఉన్నప్పటికీ ఈ పాఠశాలలో కేవలం 5వ తరగతి వరకే విద్యార్థులు విద్యనభ్యశించాలని మిగిన 6,7,8వ తరగతుల విద్యార్థులు ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యనభ్యశించాలని ఆదేశించటం దారుణం అంటూ ఎంఈఓ జయానాయక్ ఎద్దుట నిరసనకు దిగారు. విద్యార్థుల సంక్షేమమే మా లక్ష్యంగా అందుకోసం అనేక పథకాలను

విత్తనశుద్ధి చేసుకుంటేనే తెగుళ్ళను నివారించవచ్చు : వ్యవసాయశాఖ ఏడి రవి

బుక్కరాయసముద్రం జూన్ 17 ప్రభాతవార్త

విత్తనశుద్ధిచేసుకుంటే తెగుళ్ళను నివారించవచ్చనని వ్యవసాయశాఖ ఏడి రవి అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియంపేట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం సర్పంచు నాగార్జున ఆధ్వర్యంలో స్థానిక రైతుసేవాకేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడి రవి మాట్లడుతూ సకాలంలో వర్షాలు కురుస్తున్నందున రైతులు వేరుశనగ విత్తే సమయంలో కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు.ఒక కేజి విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్2 మిల్లి 3గ్రాముల మాంకో జెబ్‌ను కలుపుకొవాలని జీవని యంత్రణ ద్వారా అయితే ట్రయ్‌కోడెర్మా పొడి మందును కేజీ విత్తనా నాకి 8 గ్రాములు కలుపుకోని విత్తుకోవాలన్నారు.వరినారు పోసుకొను చున్నా రని నాటే సమయానికి ముందు 3-జి గుళికలు వేసి నారను భూమినుండి వేరుచేయ్యవలేనని నాటేసమయంలో కొనలను తుంచి నాట వలెనని నారును క్లోరో పైరిఫోస్ ద్రావణంలో ముంచి నాటవలెను. ఫార్మ పాండ్స్ నిర్మించుకొని పంటలను సంరక్షించుకోవాలని సూచించారు.రైతులకు పీఎంకిసాన్ అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు రూ, 7000 ఈ వారంలో విడు దల అవుతాయని రైతులు ఈకెవైసీ కొరకు రైతుసేవా కేంద్ర ములకు రానవసరం లేదని ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పా ట్లు ద్వారా రైతుల ఈకెవై సీని తీసుకున్నదని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో వారిఇతోపాటు మం డల వ్యవసాయాధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి, రైతుసేవా కేంద్రం ఇంచార్జి చౌడేశ్వరి గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లడుతున్న వ్యవసాయశాఖ ఏడి రవి

రైతులు ఆశించిన దిగుబడులు సాధించాలన్నదే మా లక్ష్యం
- మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ - నేమళ్ళపల్లిలో పొలం పిలుస్తోంది

పామిడి, జూన్ 17 ప్రభాతవార్త

వేరుశెనగ పంట సాగులో రైతులు ఆశించిన దిగుబడులు సాధించాలన్నదే మా లక్ష్యం అని ఆధిశగా వారి అవసరమైన సహకారం అందించటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిదిలోని నీలూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసఆయ అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు అమలు చేస్తున్న పథకాలు, పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పరికరాలను రైతు సేవా కేంద్రాల ద్వార అందజేస్తూ వారికి వ్యవసాయశాఖ సేవల మరింత అందుబాటులోకి తీసుకొస్తు న్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతన్నలు పంట సాగుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 40 శాతం సబ్సిడీతో విత్తన వేరుశెనగ పంపిణి చేపడుతుందని వేరుశెనగ పంటను సాగుచేసే రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్‌ఫోన్ తీసుకెళ్ళి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బు చెల్లించి విత్తనా లను తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరిస్తూ అన్నదాత సుఖీ భవ, పిఎం కిసాన్, ట్రాక్టర్ ఇత రత్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌సి వ్యవసాయ అధికారిణి రుమ నాభేగం, వ్యవసాయ విస్తరణ అధికారి అలేఖ్య, ఏఈఓ శ్రీనివాసరావు, విఏఏ శ్రీకాంత్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోండి
- అధికారులను సన్మానించిన టిడిపి, జనసేనపార్టీ నాయకులు

పామిడి, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధికి పాటుపడాలని మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ మనాయుడును ఎన్డీఏ కూటమి నేతలు కోరారు. ఇటీవల మేజర్ పంచాయతీ కార్యదర్శిగా అశ్వర్థమనాయుడు, మండల వ్యవసాయ అధికారిగా విజర్ కుమార్ నూతనంగా బాద్య తలు చేపట్టిన నేపద్యంలో ఆయాకార్యాలయాల్లో మంగళవారం అధికారులను కలిసి ఘనంగా సన్మానించారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాస క్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని అందువల్ల అధికారులంతా సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజా భ్యున్నతికి పాటు పడాలని ఈక్రమంలో మావంతు సహకారాన్ని అం దజేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్ చౌదరీ, ముసలిరెడ్డి, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ కుమార్, కొట్టం మాలిక్, మహ బూబ్‌బాషా, కరూరు శివశంకర్, నల్లబోతుల శ్రీనివా సులు, బొమ్మా మోహన్, జనసేన పార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, అడ్వకేట్ సతీష్, లాలు స్వామి, జమీర్, అబ్దుల్, ఖాజ, సిద్దయ్య, షేక్షావలి, వడ్డే రాము, రోషన్, ఆటో సిద్ద, ధన, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు.

అశ్వర్థమ నా యుడును సన్మానిస్తున్న జనసేనపార్టీ నాయకులు

యుజీ, యూజీ, పిజి పరీక్ష ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల యూజీ, యూజీ ఆనర్స్, పీజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. మంగళవారం ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్కే యూనివర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ ఆచార్య జి.వి.రమణ, కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, పరీక్షల విభాగపతి తిరుమలేష్, వివిధ విభాగాధిపతులు పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. గత ఏప్రిల్, మే మాసాల్లో నిర్వహించిన మెగా సప్లిమెంటరీ, డిగ్రీ 6వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, ఆనర్స్, 7వ సెమిస్టర్, పిజీ మూడవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం జరిగింది. 2016-19 మెగా సప్లిమెంటరీ పరీక్షలలో 94 శాతం, ఆరవ సెమిస్టర్ పరీక్షలలో 99.6 శాతం, పిజీ 3వ సెమిస్టర్‌లో 90 శాతం, ఆనర్స్ 7వ సెమిస్టర్ లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. పరీక్షల ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో చూసుకో వచ్చని పరీక్ష విభాగాధిపతి తిరుమలేష్ తెలియజేసారు. కార్యక్రమంలో ఉప పరీక్షా విభాగాధిపతులు అక్షుతానంద, చంద్ర శేఖర్, జి.ఎల్.ఎన్. ప్రసాద్, పల్లవి, ఫిరోజ్ ఖాన్, అహ్మద్, నరసింహులు, సోమశేఖర్, కేశాలు, సూగ ప్ప, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఏ డి సీ ఏ అండర్ 19 మహిళా జట్టు ఎంపిక

అనంతపురం క్లాక్ టవర్, జూన్ 17, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అండర్ 19 మహిళా జట్టు ఎంపిక చేయబడి నది. నెల్లూ రులో 19 నుండి 24 జూన్ 2025 వరకు జరగనున్న ఏసిఏ సౌత్ జోన్ అండర్ 19 మహిళా ఇంటర్ డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లలో పాల్గొనే ఏ డి సి ఏ అండర్ 19 మహిళా జట్టుకు కిం ది క్రీడాకా రులు తాత్కాలి కంగా ఎంపిక చేయబడ్డారు, ఈ జట్టు ఈ రాత్రి నెల్లూరుకు ప్రయా ణిస్తోంది. అనంతపురం అండర్ 19 జట్టు బి. నేహా,బి. హిమ వర్షిణి, పి. రోష్నారా, బి. ఛాయ శ్రీ. స్వాతి, గీతిక, కె. గౌతమి,ఎ. హన్సి రెడ్డి, ఎం. ధర మోహన్, బి. అమూల్య, బి. నందిని , బి. తేజేశ్వని, కె. మైత్రి, చక్రికా, తరుణం స్టాండ్ బైస్ ఎ. మాన్విత,భువనేశ్వరి,బి. యవన, నాగ జ్యోతి, చైత్ర, పి. స్రవంతి, హుస్నా హజీరా జట్టు కోచ్ నజీర్ అహమ్మద్.

అండర్19 మహిళా జట్టు

నేడు శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు

బుక్కరాయసముద్రం,

జూన్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో నేటి నుండి మండల పూజలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ ఆలయ కమిటీ సభ్యులు మాట్లడుతూ శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాల యంలో అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట జరిగే నేటికి 41 రోజులు పూర్తి అయినం దున బుదవారం రోజు అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు నిర్వహించబడును కావున భక్తాదులందరూ ఈ మండల పూజల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయకమిటి సభ్యులు కోరుచున్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహం

ప్రభుత్వ విద్యార్థుల వసతిగృహాలలో దోమలనివారణ మందు పిచికారి

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రభుత్వ విద్యార్థుల వసతి గృహాల్లో మంగళవారం దోమల నివారణమందు పిచికారి చేసినట్లు మలేరియాసబ్ యూనిట్ అధికారి మద్దయ్యతెలిపారు.తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మలేరియాసబ్ యూనిట్ సిబ్బంది, తరిమెల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా దోమలమందు మెలాథిన్ డబ్లూ ్యడిపి25శాతం పిచికారిచేయడం జరిగిందని, మండల కేంద్రంలోని కెజిబివి, బిసి బాయ్స్ హాస్టల్, ఎస్సీ బాయ్స్ హాస్టళ్లలోని వసతి గృహాల్లో దోమల మందును పిచికారి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీధర్‌మూర్తి, అశ్వర్థనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, రమణయ్య, శైలజా, బిసి హాస్టల్ వార్డెన్ నాగరాజు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామాంజి నేయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల నివారణ మందును స్ప్రే చేస్తున్న దృశ్యం

జగనన్నను కలిసిన ప్రవాసాంధ్రులు

మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎన్ఆర్ఐ వైయస్సార్సీపీ నేతలు

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని వివి ధ దేశాల నుండి వచ్చిన ఎన్ఆర్ఐ వైయస్సార్సీపీ నేతలు మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి తమ పాత్రను వివరించేందుకు వచ్చిన ప్రవాసాంధ్రుల భావాలు, సూచనలు, ఆకాంక్షలను జగనన్న నిశితంగా వినడం జరిగింది. పార్టీ పునర్నిర్మాణానికి, వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు ప్రవాస నాయకుల సహకారం కీలకమని జగన్ స్పష్టం చేశారు. ఆ దిశగా పనిచేయాలని సూచనలు కూడా అందించారు. పెడ్డిరెడ్డి (సిడ్నీ, ఆస్ట్రేలియా) కృష్ణ (కెనడా), కుమార్ రెడ్డి (యునైటెడ్ కింగ్‌డమ్), సారథి వంగా (నెదర్లాండ్స్) కామేష్ (జర్మనీ) నవీన్ (చికాగో) యు.ఎస్.ఎ, వంశీ (చికాగో, యు.ఎస్.ఎ) ఈ నాయకులు మాట్లాడుతూ ..మేము ప్రపంచవ్యాప్తంగా వైఎస్సార్సీపీ అభిప్రాయాలను విస్తరింపజేస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతో సమష్టిగా పని చేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి గారికి నేడు పరిచయం అయిన ప్రవాసాంధ్ర నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన తహశీల్దారు శేషారెడ్డిని కలిసిన టిడిపి నేతలు

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల మండల తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారు శేషారెడ్డిని మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో టిడిపి నాయకులు మాజీ తెలుగు యువత కార్యదర్శి మాసుల్ చంద్రమోహన్, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి బ్యాళ్ల నాగేంద్ర, చాకలి వెంకటేష్, ఆకులేడు నాగభూష ణం, బండమీదపల్లి రమణ, గుర్రప్ప,మాసుల్ ప్రకాషష్, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

నేడు శింగనమలలో యోగాంధ్ర

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నేడు (బుధవారం) యోగా నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరు కానున్నారన్నారు. ఈ సందర ్భంగా యోగాంధ్ర నిర్వహించే మైదానాన్ని ఎంపిడిఓ భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఎంఇఓ నరసింహరాజు, శివ ప్రసాద్, ఆయకట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్యనారాయణ, సి.వెంకటేష్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేష్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, కాయలరమణ యాదవ్, అధికారులు పరిశీలించారు.

ఉపాధ్యాయుల ఆన్ లైన్ వెబ్ కౌన్సిలింగ్ బదిలీల్లో జరిగిన అన్యాయాన్ని సవరించాలి - ఎస్‌టియు నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ వెబ్ కౌన్సిలింగ్ నందు జరిగిన అన్యాయాన్ని సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిఇఎఎమ్ ప్రసాద్ బాబుకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణి భూషణ్ డిఇఒతో మాట్లాడుతూ.. ఎస్‌జెపి గుంతకల్ ఉన్నత పాఠశాల ఎస్ఎపిఎస్ ఉపాధ్యాయుడు స్పౌస్ కెజిబివిలో పని చేస్తున్నదని ఆ పాఠశాలకు ఆప్షన్స్ ఇచ్చి అలాట్ కావడం జరిగినది ఆయన అక్కడ చేరిపోవడం జరిగినది. అయితే ఎస్‌జిటిల మాన్యువల్ కౌన్సిలింగ్ నందు జిల్లా అధికారులు మరియు అబ్జర్వర్ గారు సూచనల మేరకు కెజిబివిలలో పని చేస్తున్న కొన్ని క్యాడర్ ల వారికి స్పౌస్ వర్తించదని వారికి తీసివేసి జనరల్ లో అవకాశయం ఇవ్వడం జరిగినది. అయితే స్కూల్ అసిస్టెంట్‌ల విషయంలో వర్తింప చేసి జనరల్ వారికి అన్యాయం చేయడం వలన వారు మంచి స్థానాలు కోల్పోవడం జరిగినది. అలా జరగడం వలన పాయింట్ లలో సీనియర్ అయిన అభ్యర్తి గుంతకల్ కాకుండా ధర్మవరంకు అలాట్ కావడం జరిగినది. ఇది అన్యాయం దీనిని సవరించాలి. అలాగే గుత్తిలో పని చేసే ఎస్ఎపిడి ప్రిఫ రెన్సియల్ కాటగిరిలో దరఖాస్తు చేసుకొని ఆప్షన్స్ ఇచ్చే సమయంలో జనరల్ కేటగిరీ లో కూడా ఆప్షన్స్ పెట్టుకోవచ్చని ప్రభుత్వం కల్పించిన సౌలభ్యం మేరకు ఆప్షన్ జనరల్ కేటగిరీలో గుత్తి మండలము లో పెట్టడం జరిగినది. అయితే అలా అలాట్ కాకుండా ప్రిఫ రెన్సియల్ కేటగిరీ క్రింద డి హిరేహాల్ మండలం సోమలాపురం ఉన్నత పాఠశాలకు అలాట్ అయ్యారు ఇది అన్యాయం. ఆయన ప్రభుత్వం కల్పించిన ఆదేశాల మేరకు ఆప్ట్ చేసిన గుత్తి మండలము అలాట్ చేయాలని గ్రీవెన్స్ ఇవ్వడం జరిగినది. కానీ ఇంతవరకు ఆయనకు న్యాయం జరగలేదు. మహిళా ఎల్‌పిటి అభ్యర్థికి కూడా ఇంతవరకు ప్లేస్ అలాట్ కాలేదు. ఇది కూడా పరిష్కరించాలి. అలాగే అమరాపురం మండలం లో గౌడనకుంట ఉన్నత పాఠశాలలో ఒక తెలుగు ఎస్ఎ ఖాళీ ఉంటే ఇద్దరిని అలాట్ చేశారు ఆయన పెట్టుకొన్న తర్వాత ప్లేస్ ఇంకొకరికి అలాట్ చేశారు. ఆయన గ్రీవెన్స్ పలు మార్లు ఇచ్చినప్పటికీ ఈ రోజు ఉన్నఫళంగా బ్రహ్మసముద్రం మండలంలోని గుండుగాని పల్లి ఉన్నత పాఠశాల కు ఆర్డర్ జెనరేట్ కావడం జరిగినది ఇది చాలా చాలా అన్యాయం. ఆయన అభ్యర్థన మేరకు అన్యాయం జరిగింది కాబట్టి ఈ నెల పదవీ విరమణ పొందే వారి స్థానాలలో పోస్టింగ్ ఇవ్వాలని సంఘ పక్షాన డిమాండ్ చేయడమైనది. గుత్తి మండలములో ఎస్‌జిటి ల మాన్యువల్ కౌన్సిలింగ్ నందు గుత్తి మండ లము మామిడూరు యు పి పాఠశాల కోరుకొన్న మహిళా ఉపాధ్యాయు రాలుకు ప్రభు త్వం నుండి అందరి లాగే ఆర్డ ర్ వచ్చినప్పటికీ ఎంఇఒ చేర్చుకో లేదు. ఎంఇఒని సంఘ పక్షాన సంప్రదించగా నాకు డిఇఒ గారు అబియన్స్‌లో పెట్టమన్నారు అందులకు ఆమెను విధులలో చేర్చు కోనని చెప్పడము ప్రభుత్వ ఉత్తర్వుల ను అధికారులు తుంగలో తొక్కడం తిరిగి డిఇఒ కార్యాలయానికి వెళ్లాలని చెప్పడం అధికారుల నిర్లక్ష్యానికి మహిళా ఉపాధ్యాయురాలు నిరా శ చెంది మానసిక వేదనకు గురిఅయినది. కౌన్సిలింగ్ జరిగినప్పుడు వేకన్సీ చూపకుండా ఉంటే ఆమె ఇంకొక ప్లేస్ కోరుకునేది. ఇది చాలా అన్యాయం. ఎస్ షర్మిల ఎస్‌జిటి మడకశిర మండలంలో పనిచేస్తూ స్పౌస్‌ని పుట్టపర్తిలో పని చేస్తున్న సందర్భంగా పుట్టపర్తి మండలం కావాలని ఓపెన్ చేస్తే ఖాళీలు లేవు. ప్రక్కన ఉన్న పెనుగొండలో ఓపెన్ చేస్తే ఒక అరైజ్డ్ వేకన్సీ ఉన్నది. ఆ పాఠశాలను ఎన్ను కోవడం ఆ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య అతి తక్కు వ గా ఉన్నందున భవిష్యత్ లో పోస్ట్ పోతుందని చెప్పడం వలన కౌన్సిలింగ్ పూర్తి అయిన తర్వాత లెఫ్ట్ ఓవర్ వేకన్సీలను ఇవ్వాలని కోర డమైనది. గ్రీవెన్స్‌లో లెఫ్ట్ ఓవర్ వెకన్సీ క్రింద రోళ్ళ మండలంలోని పాఠశాల లను ఇవ్వాలని వ్రాత పూర్వకంగా డిఇఒకి వినతి పత్రం ఇవ్వడం జరిగి నది.కానీ ఇంతవరకు ఆర్డర్ రాలేదు. ఆమె రేషనలైజేషన్ లో ఉన్నది. వెంటనే రాష్ట్ర అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడమైనది .త్వరగా ఇవ్వకపోతే జాయినింగ్ తేదీలు, జీతాలు సమస్య వస్తుంది. కావున సమస్యను వెంటనే పరిష్కరించాలి. వినిజూ గివీజూవి తీవీల్రీ ఉన్నత పాఠశాలలో విదిది పోస్టులో గిళితివినిదీ అయిన ఉపాధ్యా యు డు నాగేంద్ర గారిని అక్కడే ఉంచాలని కోరడమైనది .ఇంకనూ ఇబ్బంది పడే ఉపాధ్యాయులు చాలా మంది ఉన్నారని వారందరికీ ఖచ్చితంగా న్యాయ ం చేయాలని ఎస్‌టియు సంఘము ఉపాధ్యాయుల పక్షాన నిలబడి న్యాయం చేయుటకు కృషి చేస్తుందని తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు ప్రభాకర్, నాయుడు, నాగభూషణ,మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

యోగాంధ్రలో పాల్గొందాం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

జీవ నాడిలో ఒక భాగమైన యోగా గురించి మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం నేడు నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు, ఉదయం 6:00 గంటలకు యోగాంధ్ర 2025 సామూహిక యోగా కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని, ఈ కార్యక్ర మంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడులు హాజరవుతారని, కావున ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పాలొనాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. అనంతరం మండల కేం ద్రంలోని కెజిబివి టైప్-4 బాలికల వసతి గృహాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

బండారు శ్రావణిశ్రీ

ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామానికి వస్తే రైతు బిడ్డనే.. ఎమ్మెల్యే దగ్గుపాటి..

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే దగ్గుపాటి స్వగ్రామం బండమీద పల్లికి కుటుంబంతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే పంటలను పరిశీలించారు. ఎమ్మెల్యే.. పంటల పరిస్థితి గురించి ఆరా తీశారు. తన పాత రోజులను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే పంటలను జాగ్రత్తగా కాపాడాలని కూలీలకు సూచించారు. వ్యాపారం, రాజకీయాల్లో కంటే వ్యవసాయంలో ఉంటేనే ఎక్కువ సంతోషం ఎమ్మెల్యే దగ్గుపాటి బండమీదపల్లికి వస్తే ఆ సంతోషం వేరుగా ఉంటుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

సొంత వ్యవసాయ క్షేత్రంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

త్వరలో దేశంలోనే ఆంధ్రాదే అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి) చెక్కును, 5 ఎకరాల స్థలం, 6 సెంట్ల ఇళ్ల స్థలాల పత్రాలను మంత్రి సవితమ్మ అందచేశారు. అనంతరం మురళీనాయక్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మ్మ మాట్లాడుతూ మురళీనా యక్ కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా వుంటుందని త్వరలోనే ఘాట్ వద్దకు 16 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తామని అదేవిధంగా గోరంట్ల మండలంలో మురళీనాయక్ విగ్రహం, జిల్లా కేంద్రంలో ఒక కాంస్య విగ్రహాన్ని కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. త్వరలో దేశంలోనే ఏపి నెంబర్-1 రాష్ట్రంగా ఆవిర్భవించం ఖాయమని, గత ప్రభుత్వం వేధింపులు తాళలేక రాష్ట్రం నుండి తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ నెల 21న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నామన్నారు. మద్యం కేసు విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతోందని, ఇందులో ఎవరి జోక్యమూ లేదని స్పష్టంచేశారు. జగన్ అరాచక పాలనను తట్టుకోలేక ప్రజలు ఆయన్ను అధికారం నుండి డైవర్ట్ చేశారని మంత్రి సవితమ్మ ఎద్దేవా చేశారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి సహకారంతో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున అమలవుతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. వితంతు, వృద్ధ్యాపు పెన్షన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు పెంచామన్నారు. స్పౌజ్ పెన్షన్లను కూడా అందచేయబోతున్నామన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ఉచిత ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో భారీ ఎత్తున రహదారులను నిర్మిస్తున్నామన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇంటర్ కళాశాల్లో సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లు, పాఠశాలలకు మరమ్మతులతో పాటు అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ 15 వేలు చొప్పున అందచేస్తున్నామన్నారు. ఇందులో 2 వేలు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం రాష్ట్రంలో భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సిని నిర్వహిస్తున్నామన్నారు.

21 నుండి అన్నదాత సుఖీభవ అమలు : ఈ నెల 21వతేదీ నుండి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు కూడా ప్రారంభించామన్నారు. ముఖ్యంగా రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా

04ATP17_04ATP17.qxd 17-06-2025 PM 10:55 Page 1

ఏడాది కాలంలో 4పంచాయతీల్లో 10కోట్లతో అభివృద్ధి పనులు

- మరో 28 కోట్లతో ప్రతిపాదనలు - పంచాయతీల్లో ఏ సమస్య ఉన్నా.. నా దృష్టికి తీసుకురావాలని తెలిపిన ఏమ్మెల్యే.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి.

సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు

అనంతపురం రూరల్, జూన్ 17 ప్రభాతవార్త

కూటమిప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల్లో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వర లక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ దివాకర్ రూరల్ మండల సర్వస భ్య నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ హాజరై నాలుగు పంచాయతీల పరిధిలో నెల కొన్న సమస్యలు, చేపట్టబోయే అభి వృద్ధి కార్యక్రమాల గురించి కూడా చర్చించడంతో సర్పంచులు స్టాంపు డ్యూటీ పడటం లేదని స్టాంపు డ్యూటీ వచ్చే విధంగా సెలవు తీసు కోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే 10 కోట్ల రూపాయలతో నాలుగు పంచా యతీల్లో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. మరో ఆరు కోట్ల రూపాయల పనులు ప్రతి పాదన లుపం పించామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి కార్యక్ర మాలకు 22 కోట్ల రూపాయలతో పనులు అంచనాలు వేస్తున్నామని చెప్పా రు. వర్షాకాలం ప్రా రంభమవుతున్న నేపథ్యంలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు వివరించారు. అందుక నుగుణంగా అధికారు లుపనిచేయాలన్నారు ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పంచాయతీ పరిధిలోని పాఠశాలలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో కంటే భిన్నంగా ఇప్పుడు మధ్యాహ్న భోజనానికి సన్నబియాన్ని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. నాలుగు పంచాయతీల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్నా.. తన దృష్టికి అది, కారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు తీసుకురావచ్చని దానిపై వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీ సీలు సర్పంచ్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదిత రులు పాల్గొన్నారు.

ద్రోన్ ఆపరేటర్లుగా యువతకు ఉద్యోగ, ఉపాధి

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు - కళ్యాణదుర్గంలో డ్రోన్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

డ్రోన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

డ్రోన్ల పనితీరును వివరిస్తున్న కంపెనీ ప్రతినిధులు

కళ్యాణదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం యువతకు డ్రోన్ నిర్వహణలో శిక్షణ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, యు వత భవితకు భరోసా కల్పిస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురే ంద్రబాబు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక వద్ద వ్యోమిక కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉచిత డ్రోన్ ఆపరే టింగ్ శిక్షణను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడు తూ సాంకేతిక పరిజ్ఞానం వివిధ రంగాలలో ఉపయోగ పడేలా శాస్త్రవేత్తలు అనేక ప్రక్రియలను రూపొందిస్తున్నారని, డ్రోన్ల సాంకే తిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో కూడా ఉపయోగ పడేలా తయారు చేశారని, భవిష్య త్తులో డ్రోన్ల నిర్వహణ ఎంతో ప్రాచుర్యం పొందే అవకాశం ఉందని, ఇందులో భాగంగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించా లనే లక్ష్యంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కూడా డ్రోన్ల శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు కూడా రాష్ట్ర రాజధాని అమరావతిని డ్రోన్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయు డు తోడ్పాటుతో కృషి చేస్తున్నారని అన్నారు. డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార యక్రమం ప్రతి నెల రెండు బ్యాచ్‌లుగా వంద మంది యువతకు శిక్షణ ఇస్తా రని, నిరుద్యోగ యువత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉపా ధి మార్గాలను అందిపుచ్చుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యోమిక కంపె నీ ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 3 వేలు వున్న సామాజిక పెన్షన్లను ఒకే దఫాలో 4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల పెన్షన్లను 6 వేలకు పెంచి చరిత్ర సృష్టించామన్నారు. అలాగే దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో తల్లికి వందనం కింద ఒక ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అంతమందికి 13 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేశామని తెలిపారు. అలాగే అన్నదాతలకు కేంద్ర సాయం 6 వేలతో పాటు రాష్ట్రం ప్రభుత్వం 14 వేలు కలుపుకొని 20 వేల రూపాయలను ఈ నెల 20న అందించబో తున్నా మన్నారు. అంతేకాకుండా ఆగ స్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిం చడం జరుగుతుం దన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుసు న్నంటే ఓర్వలేని వైకాపా నాయకులు అసత్య ఆరోప ణలు చేస్తున్నారని విమర్శిం చారు. గత పాలకు ల మాదిరి కేవలం బటన్లు నొక్కడం లేదని అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగు లు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావే శంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారా యణస్వా మి, పట్టణ అధ్యక్షులు బండా రు ఆనంద్, పార్టీ సీని యర్ నాయకులు తలారి మస్తా నప్ప, మాజీ ఎంపిపి ప్రతాప్ నాయుడు, పత్తి హిమబిందు, ఆనంద్‌రెడ్డి, పాల మల్లికార్జున, గుజరి మహమ్మద్‌ఖాజా, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొడదాం - ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం జూన్ 17 ప్రభాతవార్త

తల్లికి వందనంపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి తిప్పికొట్టాలని టిడిపి శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీని వాసులు పిలుపునిచ్చారు. "తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా పేద పిల్లల చదువులకు ప్రభుత్వము ఆర్థిక భరోసా ఇస్తోందని రాయదుర్గం ఆర్. అండ్.బి అతిథి గృహంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ బృహత్తరమైన పథకంతో లక్షలాది మందికి లబ్ధి చేకూరుతు ందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు చలవతో ఆర్థిక సాయం అందుతుం డటం పట్ల ఆనందం వెల్లివిరుస్తోంది. ఆ పథకం "నా భూతో నా భవిషత్" అని ఆనందం వ్యక్తపరిచారు. లబ్దిదారులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆనం దం వ్యక్తపరుస్తున్నారన్నారు. ఐతే వైకాపా మాత్రం దుష్ప్రచారం చేస్తూ. .. సాక్షి సొంత మీడియాలో ఆపద్దలు వల్లివేస్తోందని ఆగ్రహం వ్యక్తపరిచారు. తప్పుడు ప్రచారంతో నానాయాగి చేస్తూ వివాదాస్పదం చేయాలనే వైకాపా ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్దిదారుల ఆనం దంతో పాలు పంచుకొంటామని తెలిపారు. ప్రజలు మెచ్చిన పథకాన్ని వీలైతే అభినందించాలని లేదా మౌనంగా ఉండాలని పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆగిపోయిన అభివృద్ధి చం ద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభు త్వంలో తిరిగి ప్రారంభమైందని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను ఆపివేయగా 68 కార్యక్రమా లను తిరిగి ప్రారంభి ంచినట్లు వివరించారు. "అమ్మ ఒడి" పేరుతో ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానన్న హామీని జగన్ నీరుగార్చారని ధ్వజమెత్తారు. ఇలాంటి నయవంచకుడు అతని పార్టీ, మీడియా వండి వార్చే ఆపద్దాలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం సిఫార్సులు చేసే రోజులు చూస్తారు

- విద్యాశాఖ విషయంలో మంత్రి నారా లోకేష్ కొత్త ఒరవడితో ముందుకు వెళుతున్నారు

- తల్లికి వందనం సంబరాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్

. వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు త్వరలోనే చూస్తారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తల్లికి వందనం పథకం ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని ఓల్డ్‌టౌన్‌లో వున్న ప్రభాకర్ పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా పిల్లల చేత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆ తర్వాత థాంక్యూ సిఎం సర్, థాంక్యూ లోకేష్ సార్ అంటూ పిల్లలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకంతో ప్రతి ఒక్కరిలో ఆనందం కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారని ఇప్పుడు తిరిగి 12 లక్షల మంది బడికి వస్తున్నారన్నారు. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వస్తుందని, ఇంకా కొంతమంది రానివారికి త్వరలోనే అందుతుందన్నారు. గతంలో పిల్లలకు ఇచ్చే బ్యాగుల మీద జగన్ ఫోటో ఉండడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఒక అవినీతిపరుడి ఫోటో చూస్తూ పిల్లలు చదువుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కల్పించారన్నారు. కానీ ఇప్పుడు పిల్లల్లో స్ఫూర్తి నింపే విధంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల ఫోటోలతో పిల్లలకు విద్యా కానుకలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఆందోళన వైసిపిలో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట..

ఎమ్మెల్యే రాజు.

సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జూన్ 17 ప్రభాతవార్త,

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్ష ులు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి లు లబ్ధిదారు లకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. పట్టణ లో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 32 మందికి 13.46 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నా రు.పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందు కోసం అధునాతన పరికరాలు సమకూ ర్చడం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామిలకు కృతజ్ఞత తెలిపారు . ఈ కార్యక్రమ ంలో మండల కన్వీనర్లు. నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువులతో కూడా రాజకీయాలు చేసిన వ్యక్తి.. సైకో జగన్ రెడ్డి

- పిల్లల బ్యాగుల మీద ఆయన ఫోటోలు ఎందుకు - విద్యా మిత్ర పాఠశాల కిట్ పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత - గతంలో పబ్లిసిటీ పిచ్చి.. ఇప్పుడు ప్రభుత్వంపై నిందలు వేసే కుట్రలు - పిల్లలతో రాజకీయాలు చేయవద్దని హితవు పలికిన ఎమ్మెల్యే సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

విద్యార్థులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జూన్ 17 ప్రభాతవార్త

పిల్లల చదువులతో కూడా రాజకీ యాలు చేసిన ఒక సైకో లాంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాం ఠశాలనందు సర్వేపల్లి రాధాకృ ష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ పంపిణీ కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు ఉపాధ్యా యులు ఘనస్వాగతం పలికారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేశారు అనంతరం తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకను అందజేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పాఠశాలంటే దేవాలయాలలాంటివని ఇక్కడ కూడా గత ఐదేళ్లలో రాజకీ యాలు చేశారన్నా రు. విద్యార్థులకు అందించే స్కూల్ బ్యాగులు, బెల్టు ఇతర వాటిపై జగన్మో హన్ రెడ్డి ఫోటోలు వేసుకొని పబ్లిసిటీ చేసుకు న్నారన్నారు. కానీ ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయులు ఫోటో లతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీలే దన్నారు. రాప్తాడు మం డల ంలోనే సుమారు 3వేల మందికి విద్యా మిత్ర కిట్లు అంద జేసిన ట్లు వివ రించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మందికి విద్యా మిత్ర కిట్లు అంద జేసేందుకు 950కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అలాగే తల్లికి వందనం కింద రాప్తాడు మండలంలో 5వేల మందికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు అంది ందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 68లక్షల మందిని గుర్తించి 8వేల 8వం దల కోట్లు మంజూరు చేశారన్నారు. తొలివిడత 55 లక్షల మందికి7వేల 2వందల కోట్ల వరకు విడుదల చేసినట్లు వివరించారు. పేదల విద్య విషయంలో ఎక్క డా రాజీ పడటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొ ని విద్యా ర్థులు కూడా చక్కగా చదువుకోవాలని సూచించారు. అయితే వైసిపి నాయ కులు గతంలో చదువుల విషయంలో కూడా రాజకీయాలు చేశారని ఇప్పుడు ఓడిపోయాక కూడా వారికి బుద్ధి రావడం లేదన్నారు. ఎక్కడైనా ఏదైనా చిన్న సంఘటన జరిగితే దానిపై రాజకీయాలు చేస్తున్నా రన్నారు. ఒక బాలికపై అత్యాచారం జరిగితే పదేపదే దాని గురించి ప్రస్తావిస్తూ.. వారిని మరింత కుంగ తీస్తున్నారన్నారు. కనీసం పిల్లలను చదువులనైనా మీ రాజకీయాలకు దూరం గా ఉంచాలని ఎమ్మెల్యే సునీత వైసిపి నాయకులకు హితవు పలికారు....

పారిశుద్ధ్య పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన నగర కమిషనర్ బాలస్వామి

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అనంతపురం జూన్ 17 ప్రభాతవార్త

నగరంలో పారిశుధ్య నిర్వహణపై నగరపాలక సంస్థ కమిషనర్ బాల స్వామి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళ వారం ఆయన స్థానిక కౌన్సిల్ సమావేశపు హాలులో సానిటరీ ఇన్స్పెక్టర్లు,శానిటేషన్ సెక్రటరీ లతో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యంగా ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ మరియు చెత్త కుప్పలను 24 గంటల లోపల తీసివేయాలని ఆదేశం చారు. అదేవిధంగా నగరంలో వ్యాపారస్తు లందరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు, ఇం దులో భాగంగా నగరపాలక సంస్థ "ప్లాస్టిక్ వద్దు క్లాత్ / జూట్ బ్యాగ్ ముద్దు" అనే స్టిక్కర్ లైన్ తయారు చేయించి వాటిని అందరూ శానిటేషన్ సెక్రెటరీ లకు అందజేశారు. వీరందరూ వారి సచివాలయ పరిధి లోని అన్ని దుకాణాల వద్ద ప్రజలకు కనపడే విధంగా ఈ స్టిక్కర్ లైన్ అతికిం చవల సిందిగా ఆదేశించడం జరిగింది. మనమందరం ప్రజలందరికీ మెర ుగైన శాని టేషన్ సేవలను అందించి తద్వారా శానిటేషన్ పై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడానికి కృషి చేయాల న్నారు.అంతకు మునుపు ఉదయం నగరంలోని రోజువారి పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగర కమిషనర్, అశోక్ నగర్ బ్రిడ్జ్ వద్ద చెత్తను వెంటనే తొల గించాలని అక్కడ ప్రతిసారి చెత్త నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ను ఆదేశించడం జరిగింది.

బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, జూన్ 17, ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సత్య సాయి బాబా 100వ శతజయంతి ఉత్స వాలను దృష్టిలో ఉంచుకొని పుట్టపర్తి అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళి కలతో మంగళవారం జిల్లా కలెక్టర్ చేతన్ అధ్యక్షతన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రముఖ జాయ్ లుకాస్ కంపెనీ ప్రతినిధులు రిబిన్ పాల్ ,జాయ్ మాత్యు , పుట్టపర్తి పర్యాటక ,ఇరిగేషన్ ,రెవిన్యూ , మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక సమావేశం అయ్యారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో వివిధ కంపెనీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తనపై విశ్వాసం ఉంచి ఎన్నుకున్నందుకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఈ ఏడాది నవంబర్ మాసంలో జరిగే సత్యసాయి బాబా 100 జయంతోత్సవాలను అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించేందుకు సత్యసాయి ట్రస్ట్ సహకారంతో కూటమి ప్రభు త్వం చర్యలు తీసుకుంటుంద ని తెలిపారు. అందులో భాగంగానే పుట్టపర్తి పట్టణ అభివృద్ధికి కొంత మంది ప్రముఖులు సత్యసాయి బా బా ఆశీస్సులతో ముం దుకు వచ్చారని అందులో ప్రముఖ జాయ్ లుకాస్ కంపెనీ ప్రతిని ధులు వారి స్వంత నిధులు ఇచ్చి ఈ అభివృద్ధిలో భాగసా మ్యం అయినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే ందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు వెళ్తానని, పట్టణంలో ఉన్న 14 పార్కులు పుడా సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో పుట్టపర్తి మున్సిపల్ కమిష నర్ క్రాంతి కుమార్,అధికారులు, కూటమి పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగా చేస్తే ఎంత ఆరోగ్యంగా ఉంటారో సీఎం చంద్రబాబు ప్రత్యక్ష నిదర్శనం

- ఏడు పదుల వయసులో కూడా ఆయన యువకుడిలా పనిచేస్తున్నారు

- యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

యోగాసనాలు వేస్తున్న దృశ్యం

రాప్తాడు, జూన్ 17 ప్రభాతవార్త

ప్రతిరోజు యోగా చేస్తే ఎంత ఆరోగ్యం ఉంటారో చెప్పడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు నిలువెత్తు నిదర్శనమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం సమీపంలోని పార్క్‌లో ఏర్పాటు చేసిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి యోగా చేశారు. యోగా మాస్టర్స్ సూచించిన విధంగా ఆసనాలు వే స్తూ.. అందరిలో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మా ట్లాడుతూ.. యోగా అనేది మనిషికి ఎంత అవసరమో అందరూ తెలుసు కోవాలన్నారు. ఒక మనిషి యోగా చేస్తే ఎంత ఉత్సాహంగా ఉంటార న్నది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూస్తే తెలుస్తుందన్నారు. ఆయన ఏడుపదుల వయసు దాటినా కూడా యువకుడిలా పనిచేస్తున్నా రన్నారు. ఆయనలో ఎప్పుడూ అల సట మేము చూడలేదని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టా త్మకంగా తీసుకున్నారన్నారు. గత నెల 21వ తేది నుంచి ఈనెల 21వ తేది వరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారని. ఈనెల 21న వైజాగ్‌లో 5లక్షల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించి వరల్డ్ రికార్డ్ సాధించేలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ కూడా పాల్గొంటున్నారని.. ఆరోజు నిర్వహించే కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగా అనేది అన్ని వయసుల వారికి చాలా అవసరమని యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాను.. అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

రాష్ట్రంలో కూటమి పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకేశైలజానాథ్

అనంతపురం సిటీ, జూన్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించార